బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ఆమనగల్లు : ఎంగలి సుశీల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, డిసెంబర్ 23 : తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎంగలి రఘు తల్లి ఎంగలి సుశీల ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎంగలి రఘుతో పాటు ఆయన సోదరులు బాలకృష్ణ, యాదగిరి, శ్రీనివాస్, రమేశ్‌ను పరామర్శించారు. అనంతరం సుశీల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మాజీ ఏఎంసీ చైర్మన్ నాలపురం శ్రీనివాస్‌రెడ్డి , మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, సీనియర్ నాయకులు రాములు, వస్పుల సాయిలు, వెంకటేశ్, శ్రీధర్, యాదయ్య, మహేశ్, దేవేందర్ ఉన్నారు.

గట్టుఇప్పలపల్లిలో..

కడ్తాల్ : తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన మరియమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సోమవారం మధ్యాహ్నం స్థానిక నాయకులతో కలిసి మరియమ్మ మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. అనంతరం ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో వెంకటయ్యయాదవ్, దశరథ్‌నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, రాజు, కృష్ణయ్య, పురుషోత్తం, విష్ణు, శంకర్, చంద్రకుమార్, తిరుపతి తదితరులు ఉన్నారు.

కేసీఆర్ హయాంలోనే సంక్షేమ పథకాలు

ఆమనగల్లు : కేక్ కట్ చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్ గుప్తా

ఆమనగల్లు, డిసెంబర్ 23 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతిగా వ్యవహరించి వారి అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్ గుప్తా తెలిపారు. ఆమనగల్లులోని సింగిల్ విండో కార్యాలయం వద్ద మున్సిపాలిటీ కౌన్సిలర్ కమతం రాధమ్మతో కలిసి రైతు దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం రైతులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో దేవేందర్, డైరెక్టర్లు శ్రీపాల్, దోల్యానాయక్, వెంకటేశ్, నాయకులు, రైతులు యాదయ్య, జంగయ్య, గన్యా, రూప్‌సింగ్, రాజేశ్, యాదమ్మ, రాములమ్మ, సిబ్బంది మహేశ్, సురేశ్, అల్లాజీ పాల్గొన్నారు.

దేవరంపల్లిలో..

చేవెళ్ల రూరల్ : మండల పరిధిలోని దేవరంపల్లిలో సోమవారం వెల్‌స్పన్ ఫౌండేషన్, వెల్ కృషి ఆధ్వర్యంలో బెటర్ కాటన్ ప్రాజెక్ట్‌లో భాగంగా జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వెల్ కృషి బెటర్ కాటన్ మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.. రైతుల కృషితో సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు తీసుకొచ్చిన విలువైన కృషిని గుర్తించి, వారికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో బెటర్ కాటన్ ఈవో ఓం నాథ్, వెల్ కృషి సిబ్బంది రామారావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ :దేవరంపల్లిలో రైతు దినోత్సవంలో పాల్గొన్న ఫౌండేషన్ సభ్యులు, రైతులు

పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

- ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి
- ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ

ఇబ్రహీంపట్నం రూరల్ : ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న ఆర్డీవో అనంతరెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్, డిసెంబర్ 23 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఆయా శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో మొదటిసారిగా ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన పలు రకాల సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. ఇకమీద ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే అవసరం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా ఇబ్రహీంపట్నంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని సమస్యలు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

23 ఫిర్యాదులు

చేవెళ్లటౌన్ : చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 23 ఫిర్యాదులు వచ్చాయని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ తెలిపారు. ధరణి సమస్యపై 15, పింఛన్ రావడం లేదని 3, గృహజ్యోతికి సంబంధించి ఒకటి, భూమి కొలతలకు సంబంధించి 3, రుణమాఫీ కాలేదని ఒకటి మొత్తం 23 ఫిర్యాదులు వచ్చాయని ఆర్డీవో తెలిపారు. ఈ ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సంబంధిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, ఆపరేటర్ సర్దార్, ఫిర్యాదు దారులు తదితరులు ఉన్నారు.

చేవెళ్లటౌన్: ప్రజావాణిలో ధరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో చంద్రకళ

షాద్‌నగర్ : ఆర్డీవో కార్యాలయ ఏవో జ్యోతికి ఫిర్యాదు చేస్తున్న బాధితులు

13 ఫిర్యాదులు

షాద్‌నగర్ : షాద్‌నగర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 13 ఫిర్యాదులు వచ్చాయని కార్యాలయ ఏవో జ్యోతి తెలిపారు. ధరణి సమస్యలపై 6, భూ సర్వేపై 4, పింఛన్లు, డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం ఒక్కో ఫిర్యాదు వచ్చిందని, మరో బాధిత వృద్ధుడు కుటుంబ సభ్యులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఫిర్యాదులను పరిశీలించి నెలలోపు పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ప్రజావాణి ద్వారా గ్రామాల ప్రజల తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తేవాలని ఆమె కోరారు.

'ఆలూర్'ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 23 : చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే కాలె యాదయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆలూర్ ఉప సర్పంచ్ కసిరె వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ నరేందర్, గ్రామ పెద్దలు కె.నర్సింహులు, జి.అశోక్, టి.శేఖర్, శ్రీశైలం. షబ్బీర్, యాదిరెడ్డి, కె.శేఖర్, సీహెచ్.నర్సింహులు, శ్రీనివాస్, టి.ప్రభాకర్, సీహెచ్.ప్రభాకర్, కుమార్, బెన్నీ తదితరులు ఉన్నారు.

రోడ్డును కబ్జాదారుల నుంచి కాపాడాలి

యాచారం, డిసెంబర్ 23 : మండల పరిధిలోని పాత మాల్ నల్లవెల్లి రోడ్డును కొంత మంది కబ్జాకు గురి చేసినట్లు గ్రామస్తులు తహసీల్దార్ అయ్యప్పకు సోమవారం వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో సర్వే చేసి, కబ్జాదారుల నుంచి నల్లవెల్లి రోడ్డును కాపాడాలని, హద్దులు పాతాలని వారు కోరారు. స్పందించిన ఆయన వెంటనే సర్వే చేపట్టి కబ్జా నుంచి కాపాడుతామని, కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రాములు తదితరులు ఉన్నారు.

అదృశ్యమైన మహిళ మృతి

సంతోష(ఫైల్)

నందిగామ, డిసెంబర్ 23: అదృశ్యమైన మహిళ చెరువులో పడి మృతి చెందిన ఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాలు.. ఫాతిమాపూర్‌లో నివాసముండే దండుగుల సంతోష (28) ఈ నెల 19 నుంచి కనిపించకడం లేదని కుటుంబ సభ్యులు 22న పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఫాతిమాపూర్‌లోని గొదుమకుంట చెరువులో మహిళ మృతదేహం కనిపించడంతో పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి కుటుంబ సభ్యులకు చూయించడంతో సంతోష మృతదేహంగా గుర్తించారు. సంతోషకు టీబీ వ్యాధి ఉండటంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తూరు పోలీసులు తెలిపారు.

విద్యార్థులు రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

సర్దార్‌నగర్ లో రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ తదితరులు

షాబాద్, డిసెంబర్ 23 : విద్యార్థులు గణిత మేధావి శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని షాబాద్ ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని సర్దార్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో గణితమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు గణితాన్ని ఇష్టంగా నేర్చుకుని గణిత మేధావులు గా తయారు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజిలమ్మ, కవిత, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యం పెంపొందించేందుకు కృషి

విద్యార్థినులకు శిక్షణ ధ్రువపత్రాలను అందజేస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి

మొయినాబాద్, డిసెంబర్ 23 : విద్యార్థుల్లో జీవన ప్రమాణాలు.. జీవన నైపుణ్యం పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని సాంఘిక సంక్షేమ శంకర్‌పల్లి గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. మండల పరిధిలోని శంకర్‌పల్లి గురుకుల బాలికల పాఠశాలలో పది రోజుల పాటు వాయిస్ ఫర్ గర్ల్స్ అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. శిక్షణ పొందిన విద్యార్థినులకు ధ్రువపత్రాలను అందజేశారు. శిబిరం ముగింపును పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. గురుకుల విద్యా సంస్థ వినూత్న పద్ధతిలో వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విద్యార్థుల్లో అనేక అంశాలపై అవగాహన కల్పించేందుకు శిబిరాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో శిబిరం కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

రంగాపూర్‌లో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో బాలశంకర్

మంచాల, డిసెంబర్ 23 : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో బాలశంకర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండ్లు లేని నిరుపేదల కోసమే ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

మాడ్గుల, డిసెంబర్ 23 : మండల కేంద్రంలో విద్యార్థులకు జీవశాస్త్రంపై టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో సర్దార్‌నాయక్ హాజరయ్యారు. అనంతరం టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పర్వతాలు, జీవశాస్త్ర ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, బాలునాయక్, రేఖ, కిరణ్ పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగింత

ఇబ్రహీంపట్నంరూరల్, డిసెంబర్ 23 : నాలుగు నెలల క్రితం తప్పిపోయి కనిపించకుండా పోయిన బాలుడిని ఇబ్రహీంపట్నం పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని కప్పాడు గ్రామానికి చెందిన చేతాళ్ల వెంకటేశ్ కుమారుడు సాయి ఈ ఏడాది ఆగస్టు 14న ఇంట్లో నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుమారుడికి మతి స్థిమితం సరిగా లేదని ఎటు వెళ్లిపోయాడో తెలియడం లేదని పోలీసుల ముందు సాయి తండ్రి వాపోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ బాలుడి కోసం వెతికారు. ఇటీవల కర్ణాటక సరిహద్దులో బాలుడి ఆచూకీ లభించింది. వెంటనే పోలీసులు తప్పిపోయిన బాలుడిని సోమవారం తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడు నాలుగు నెలల తర్వాత వచ్చేసరికి ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధుల్లేవు. ఎంతో శ్రమించి కుమారుడిని వెతికిపెట్టిన పోలీసులకు సాయికుమార్ తండ్రి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

యాచారం, డిసెంబర్ 23 : మండల పరిధిలోని పలు గ్రామాల్లో చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా మంగళవారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఏఈ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాటిపర్తి, తమ్మలోనిగూడ, కిషన్‌పల్లి గ్రామాలతో పాటు వ్యవసాయ పొలాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు సహకరించాలని ఆయన కోరారు.

తమ్ముడిని చంపిన అక్కకు జైలుశిక్ష

షాబాద్, డిసెంబర్ 23: ఆస్తి కోసం సొంత తమ్ముడిని చంపిన అక్కకు కోర్టులో యావజ్జీవ జైలు శిక్ష పడింది. సీఐ కాంతారెడ్డి తెలిపిన వివరాలు... మండల పరిధిలోని బోడంపహాడ్‌కు చెందిన అమ్డాపూరం బాల్‌రాజ్‌కు 4 ఎకరాల భూమి ఉంది. ఆస్తిలో వాటా కావాలని బాల్‌రాజ్ అక్క అరుణమ్మ 2014లో తమ్ముడితో గొడవ పడడంతో దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అప్పట్లో షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితురాలిని రిమాండ్‌కు తరలించారు. కేసు విచారణలో అక్కపై నేరం రుజువు కావడంతో సోమవారం ఎల్బీనగర్ సెషన్స్ కోర్టులో యావజ్జీవ జైలు శిక్షతో పాటు రూ.5వేలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు.

ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నాగరకుంటలో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

షాబాద్, డిసెంబర్ 23: గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వెల్‌స్పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ సురేఖ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగరకుంట గ్రామంలో వెల్‌స్పన్ ఫౌండేషన్, ఏబీవీ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 120మంది వరకు పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరంలో పేదలందరికీ బీపీ, షుగర్ తదితర వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించామన్నారు. కార్యక్రమంలో వెల్‌స్పన్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ భద్రయ్య, సిబ్బంది పవన్‌కుమార్, శిరీష, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

కర్కల్‌పహాడ్‌లో..

కడ్తాల్ : గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కర్కల్‌పహాడ్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్-రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్-గంప లక్ష్మయ్యగుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, కామినేని దవాఖాన సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక నాయకులతో కలిసి వారు ప్రారంభించారు. వైద్య శిబిరంలో 155 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు వైద్యులు అఖిల్, అనిల్ తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెకర్లు సేవ్యానాయక్, వెంకటయ్యయాదవ్, మాజీ సర్పంచ్ నాగమణి, మాజీ ఎంపీటీసీ లచ్చిరాంనాయక్, నాయకులు వెంకోబా, యాదయ్య, మహేశ్, రాజు, అర్జున్, బుచ్చిబాబు, శేఖర్, శ్రీశైలం, వీరయ్య, శ్రీను, వెంకటయ్య, నరేందర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు

ఆమనగల్లు : మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, డిసెంబర్ 23 : అర్హులందరికీ సంక్రాతి తర్వాత రేషన్ కార్డులు మంజూరు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని రైతు భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో 40మంది లబ్ధిదారులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కడ్తాల్ : మండల కేంద్రంలో తహసీల్దార్ ముంతాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కడ్తాల్ మండల పరిధిలో 31, తలకొండపల్లి మండల పరిధిలో 78 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం మక్తమాదారం నుంచి నాగిరెడ్డిపల్లి తండా వరకు రూ.1.20 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దిల్వార్‌ఖాన్‌పల్లిని పంచాయతీగా ఏర్పాటు చేయాలి

మాడ్గుల : మండల పరిధిలోని దిల్వార్‌ఖాన్‌పల్లిని పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను గ్రామస్తులు సన్మానించారు.

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయాలి

(విజేతలకు బహుమతులు అందజేసిన ఎంపీడీవో అపర్ణ, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్

షాబాద్, డిసెంబర్ 23: విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయాలని షాబాద్ ఎంపీడీవో అపర్ణ, ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో విద్యార్థులకు మండల స్థాయి జీవశాస్త్ర ప్రతిభా పరీక్ష-2024 కార్యక్రమం నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆంగ్ల మాధ్యమంలో మొదటి బహుమతి అర్చన (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సర్దార్‌నగర్), రెండో బహుమతి మహమ్మద్ అజ్జు (బాలుర ఉన్నత పాఠశాల, షాబాద్), తెలుగు మీడియంలో మొదటి బహుమతి కె.మహేశ్వరి(కేజీబీవీ, షాబాద్), రెండోబహుమతి బి.పవన్‌కుమార్(ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మన్‌మర్రి)కు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగి ఉన్న మేధాశక్తిని వెలికితీసేందుకు ఇలాంటి ప్రతిభా పరీక్షలు ఎంతగానో దోహదపడుతాయని చెప్పారు. కార్యక్రమంలో జీవశాస్త్ర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న చైర్మన్ భరత్‌కుమార్‌యాదవ్

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 23 : మండల పరిధిలోని గుంతపల్లికి చెందిన కరిమెల పోచయ్య 2023 ఆగస్టు 21న మృతి చెందాడు. ఆయన భార్య కరిమెల నర్సమ్మకు మండల కేంద్రంలోని సంఘం ప్రధాన కార్యాలయంలో సోమవారం రూ.25వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ భరత్ కుమార్‌యాదవ్ సంఘంలో సభ్యులెవరైనా మృతి చెందితే వారి కుటుంబానికి సంఘం తరఫున ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డైరక్టర్ గంట శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నార్లకొండ జంగమయ్యయాదవ్, అకౌంటెంట్ మోడెపు రాకేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

అనుమతులు తప్పనిసరి

ఆమనగల్లు, డిసెంబర్ 23: ఆమనగల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల్ మండలాల్లో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఫంక్షన్ హాల్లో, ఫామ్ హౌసుల్లో, రిసార్టుల్లో నిర్వహించే పార్టీల్లో మద్యం వాడితే తప్పకుండా అనుమతి తీసుకోవాలని ఎక్సైజ్ సీఐ బద్యానాథ్ చౌహాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి ఆన్‌లైన్‌లో తీసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఎలాంటి అనుమతి తీసుకోకుండా మద్యం వాడితే చట్టరీత్యా చర్యలు తీసుకొంటామన్నారు.

యేసుప్రభు చూపిన బాటలో నడవాలి

క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 23: యేసుప్రభు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలోని ఈడెన్‌గార్డెన్‌లో సోమవారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే పరిశీలన

నందిగామ : మండల పరిధిలోని బండకుంటతండాలో ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వేను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీవో తేజ్ సింగ్, పంచాయతీ కార్యదర్శి మల్లి కార్జున్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి వార్డు అభివృద్ధికి సహకరిస్తా..

తుర్కయాంజాల్, డిసెంబర్ 23 : మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి సహకరిస్తానని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అన్నారు. సోమవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డుల్లో రూ.4 కోట్ల 10 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ హరిత, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ అయిలయ్య, కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ, కాకుమాను సునీల్, బొక్క రవీందర్‌రెడ్డి, నక్క శివలింగం గౌడ్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, డీఈ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్ట్‌లు పంపిణీ

విద్యార్థులకు టై, బెల్ట్‌లు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 23 : మండల పరిధిలోని తంగడిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్ ఆర్థిక సౌజన్యంతో టై, బెల్ట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లావణ్యారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు రామచంద్రయ్య, మల్లేశం, బాల్ లింగం, శ్రీకాంత్, ప్రత్యూష, గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, మజీద్, విద్యార్థులు పాల్గొన్నారు.

య